క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ



ములుగు: రామగుండం కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ నుంచి బదిలీపై ములుగు ఎస్సైగా వచ్చిన వెంకటేశ్వర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లాకేంద్రంలో ఎస్పీ గాష్ ఆలంను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని, ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను కొనసాగించాలని సూచించారు.

ఎస్సైని కలిసిన నాయకులు



ఎస్ఎస్ తాడ్వాయి: తాడ్వాయి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఓంకార్ యాదవ్‌ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్ అధ్వర్యంలో నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. కాగా తాడ్వాయి ఎస్సైగా పనిచేసి వాజేడు ఎస్సైగా బదిలీపై వెళ్లిన వెంకటేశ్వరరావును కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్, నాయకులు ముజాఫర్, పాక సాంబయ్య, సర్పంచులు కళ్యాణి, నరసింహస్వామి, మహిళా నాయకులు పూలబోయిన సృజన, పాక రాజేందర్ ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో..



తాడ్వాయి ఎస్సైగా పనిచేసి వాజేడు ఎస్సైగా బదిలీపై వెళ్లిన వెంకటేశ్వరరావును బీఆర్ఎస్ నాయకులు సన్మానించి వీడ్కోలు పలికారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, ఏటూరునాగారం ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, నాయకులు దిడ్డి మోహన్ రావు, సర్పంచులు శిడం బాబురావు, శ్రీధర్, నాగేశ్వర్‌రావు, గౌరమ్మ, నాయకులు బండారి చంద్రయ్య, లింగాచారి, వసంతరావు, తిరుపతి, రఫీక్, ముంద్రాతి రాజశ్రీ, శ్రీనివాస్ ఉన్నారు.

ఇతరులతో పనులు చేయించొద్దు



వాజేడు: గ్రామ పంచాయతీల్లో ఇతరులతో పనులను చేయించవద్దని సమ్మె చేస్తున్న కార్మికులు కోరారు. మండల కేంద్రంలో కూలీలతో శుక్రవారం బ్లీచింగ్‌ను చల్లిస్తుండగా కార్మికులు వారిని అడ్డుకున్నారు. అలాగే నాగారం గ్రామ పంచాయతీ సెక్రెటరీ ప్రభాకర్‌తో గ్రామ పంచాయతీల కార్మికులు మాట్లాడారు. తాము సమ్మె చేస్తున్న సమయంలో పనులను చేయిస్తే తమ సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు. గ్రామ పంచాయతీల్లో పనులను బయటి వారితో చేయించవద్దని కోరారు.

పేదల సంక్షేమానికి కేసీఆర్ పెద్దపీట



రామన్నగూడెంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేస్తున్న బడే నాగజ్యోతి



కన్నాయిగూడెం: పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్

ఏటూరునాగారం: పేదల సంక్షేమానికి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పలువురికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను జెడ్పీ చైర్‌పర్సన్ పంపిణీ చేశారు. అయినాల పావనికి రూ. 48వేల 500, వావిలాల రాములమ్మ రూ.42వేలు 500, దుబ్బ శ్రీనివాస్ రూ.37వేలు 500, పల్ల నరేష్ రూ.27వేలు 500, కుండగొర్ల రమాదేవి రూ.20 వేలు, అటిక వెంకటరమణ రూ.18వేల విలువ గల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పాటుపడుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స ఎంతో మందికి ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు.

కన్నాయిగూడెం: కార్యకర్తలను బీఆర్ఎస్ పార్టీ కంటికి రెప్పల కాపాడుకుంటుందని జెడ్పీ చైర్ పర్సన్ నాగజ్యోతి అన్నారు. మండలంలోని లక్ష్మీపురంలో ఇటీవల బోట రవి ప్రమాదవశాత్తు మృతి చెందగా బాధిత కుటుంబానికి రూ.రెండు లక్షల పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు అందజేశారు. అనంతరం గ్రామస్తులు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని నాగజ్యోతి సమర్పించారు.

ముంపు ప్రజలకు అండగా ఉంటాం..



ఎలిశెట్టిపల్లి వాగు వద్ద పరిశీలిస్తున్న నాయకులు

ఏటూరునాగారం: వాగులు, గోదావరి వరద, వర్షపు వరదలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, సహాయక చర్యలలో భాగస్వాములు అవుతామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. మండలంలోని ఎలిశెట్టిపల్లి గ్రామాన్ని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి జంపన్న వాగు ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాగు రావడం వల్ల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయన్నారు. ఎమ్మెల్యే సీతక్క అసెంబ్లీలో ప్రతిపాదించి రూ.3కోట్లతో బ్రిడ్జి, రోడ్లు మంజూరు చేయించినప్పటికీ అభివృద్ధికి పనులకు ఫారెస్ట్, సంబంధిత అధికారులు సహకరించడం లేదన్నారు. ఎలిశెట్టిపల్లి ప్రజల అవసరాలను తీర్చడానికి వాగులో ప్రత్యేక పడవను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఖలీల్ ఖాన్, గుడ్ల దేవేందర్, వావిలాల నర్సింహారావు, వావిలాల చిన్న ఎల్లయ్య, కొండ గొర్ల పోషయ్య, ఎండీ గౌస్, డోంగిరి మధుబాబు, సులేమాన్, సరికొప్పుల శ్రీనివాస్, కర్నె సత్యం, చెల్పాక, అల్లంవారిఘణపురం సర్పంచ్‌లు సుమతి, చిన్నన్న పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

ఏటూరునాగారం: పాత పెన్షన్ సాధన సంకల్ప యాత్రను ఉద్యోగస్తులందరూ విజయవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు కిరణ్, ప్రధాన కార్యదర్శి రాజేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పాత పెన్షన్ పునరుద్ధరణకు జరుగుతున్న బైక్ ర్యాలీలో భాగంగా జిల్లాలో నేడు(శనివారం) ఉదయం 10 గంటలకు గట్టమ్మ దగ్గర నిర్వహించే బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ర్యాలీలో పాల్గొని ఉద్యోగస్తుల ఐక్యతను ప్రభుత్వానికి తెలియజేయలన్నారు.

నిల్వ నీటిని తొలగించాలి



ఏటూరునాగారం: ఎక్కెలలో నిల్వ నీటిని పారబోయిస్తున్న వెంకటేశ్వర్లు

ఏటూరునాగారం: ఏజెన్సీ గ్రామాల్లోని ప్రజల ఇళ్ల పరిసర ప్రాంతాల్లో దోమలు నిల్వలు ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటిని తొలగించాలని జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి, వైద్యాధికారి మంకిడి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని ఎక్కెల గ్రామంలో ఫ్రైడే డ్రైడేను నిర్వహించి నిల్వ నీటిని తొలగించారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బురద నీటిలో ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. దోమ కాటుకు గురికాకుండా దోమ తెరలను వాడాలన్నారు. చెత్తాచెదారం ఇంటి చుట్టూ లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం ఎక్కెల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో హెల్త్ క్యాంప్‌ను వైద్యురాలు సుమలత నిర్వహించి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ శారద, సబ్ యూనిట్ ఆఫీసర్ నర్సింగరావు, ఏఎన్ఎం భాగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా మండలంలోని చిన్న బోయినపల్లి, గోగుపల్లి, రొయ్యూర్, ఏటూరునాగారం గ్రామాల్లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టారు.

ఇప్పగూడెంలో వైద్యశిబిరం

వాజేడు: మండల పరిధిలోని ఇప్పగూడెం గ్రామంలో శుక్రవారం వాజేడు వైద్యాధికారి కొమరం మహేందర్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. పలువురిని పరీక్షించి అవసరం ఉన్న వారికి మందులను అందజేసి గర్భిణులను పరీక్షించారు. అనంతర ఇంటింటి సర్వే నిర్వహించి డ్రైడే, ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. నిల్వ ఉన్న నీటిని పారబోయడంతో పాటు ఇంటిని పొడిగ ఉంచుకోవాలని ప్రజలకు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో కోటిరెడ్డి, లలిత, మాలతి, కౌసల్య ఉన్నారు.



వాజేడు: వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి



వాజేడు: నిల్వ నీటిని పారబోస్తున్న సిబ్బంది

పార్టీ బలోపేతానికి పాటుపడాలి



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ధనసరి సీతక్క

ములుగు: కార్యకర్తలు పార్టీ బలోపేతానికి పాటుపడాలని ఏఐసీసీ మహిళా ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే సీతక్క పిలుపునిచ్చారు. తానా సభ ల నుంచి శుక్రవారం జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయానికి చేరుకున్న సీతక్క బీసీ సంఘం నాయకులను ప్రకటించి నియామక పత్రాలను అందించారు. బీసీ సంఘం పట్టణ అధ్యక్షుడిగా గుండె బోయిన రమేశ్‌యాదవ్, మండల ఉపాధ్యక్షుడిగా బోయిని రాజు యాదవ్‌లను ప్రకటించారు.

మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలు

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ కర్గే జన్మదిన వేడుకలను శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఏఐసీసీ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ ధనసరి సీతక్క ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఎండీ చాంద్‌పాషా, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవియాదవ్, బీసీ సంఘం మండల అధ్యక్షుడు పొడాల ఓం ప్రకాశ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మర్రి రాజుయాదవ్, సర్పంచ్ సూర్యనారాయణ, మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్జు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండీ అయూబ్‌ఖాన్, కంబాల రవి, జగన్మోహన్‌రెడ్డి, ఇర్సవడ్ల వెంకన్న, ఆయా మండలాల అధ్యక్షులు ఎండీ చాంద్‌పాషా, పాలడుగు వెంకటకృష్ణ, అప్సర్‌పాషా, వజ్జ సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీతక్కకు ఘనస్వాగతం

తానా సభలకు హాజరై శుక్రవారం జిల్లాకు వచ్చిన ఎమ్మెల్యే ధనసరి సీతక్కను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా స్వాగతం పలికారు. గట్టమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సీతక్కకు పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే

ఫిర్యాదు



ఫిర్యాదు చేస్తున్న కమిటీ సభ్యులు

ములుగు: మండలంలోని బండారుపల్లిలో దళితుల స్థలాన్ని అక్రమంగా కబ్జా చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి తిరిగి భూమిని అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జన్ను రవి, చుంచు రవి, మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు శుక్రవారం ఎస్పీ గాష్ ఆలంకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి స్థలాన్ని కబ్జా చేయడంతో కుటుంబం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తగిన విచారణ చేపట్టి సహకరించాలని అన్నారు. దీనిపై స్పందించిన ఎస్పీ న్యాయం జరిగేలా చూస్తానన్నారు.

విద్యుత్ మోటార్లు స్వాధీనం

టేకుమట్ల(రేగొండ): చోరీకి గురైన విద్యుత్ మోటార్లను స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేసినట్లు రేగొండ ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. రేగొండ మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన నలుగురు రైతులు సదయ్య, మొగిళి, వెంకన్న, రవి ఎస్సారెస్పీ కెనాల్‌పై ఏర్పాటు చేసుకున్నారు. కాగా, విద్యుత్ మోటార్లను రేగొండ మండల కేంద్రానికి చెందిన బత్కయ్య, నరేందర్, శివ, చందులు జల్సాలకు పాల్పడి, మద్యం మత్తులో చోరీలకు పాల్పడ్డారు. బాధిత రైతుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, అనుమానితులపై దర్యాప్తు చేపట్టగా విద్యుత్ మోటార్లను చోరీ చేసినట్లుగా అంగీకరించడంతో విద్యుత్ మోటార్లను స్వాధీనం పర్చుకుని, చోరీకి వినియోగించిన ఆటోను సీజ్ చేసి, వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వ్యక్తి మృతి

వాజేడు: మండల కేంద్రానికి చెందిన పూనెం రామయ్య(76) మూత్రం బంద్దై శుక్రవారం మృతి చెందాడు. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. కొన్ని రోజులుగా రామయ్య కాలుగు గాయమై బాధ పడుతున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం మూత్రం బద్దై పొట్టు ఉబ్బింది. వాజేడు ప్రాథమిక అరోగ్య కేంద్రానికి తరలించగా వైద్యం చేస్తుండగానే రామయ్య మృతి చెందాడు.

గిరిజన గ్రామాల్లో సౌకర్యం కల్పించండి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

వెంకటాపురం(కె): మండలంలోని గిరిజన గ్రామాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గ్యానం వాసు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సమావేశం తోట నాగేశ్వరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గిరిజన గ్రామాల్లో కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అధికారులు స్పందించి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి శ్రీను, సత్యం, ఆదినారాయణ, చారి, విజయ్, తదితరులు ఉన్నారు.

కార్యదర్శిపై చర్య తీసుకోవాలి



వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

ములుగు: విధులకు హాజరు కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు నిధుల దుర్వినియోగం చేయడానికి కారణంగా మారిన జీపీ కార్యదర్శి వనజపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగపేట మండలం కొత్తమల్లూరు గ్రామానికి చెందిన యువజనులు శుక్రవారం జిల్లా కేంద్రంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) వైవీ గణేష్, ఎమ్మెల్యే ధనసరి సీతక్క, డీపీఓ కార్యాలయ అధికారికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టాలని కోరిన పంచాయతీలో నిధులు లేవని చెప్పుకుంటూ సమకూరుతున్న ఆదాయాన్ని పక్కదారి పట్టిస్తున్నారని వాపోయారు. దీనిపై స్పందించిన అడిషనల్ కలెక్టర్ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బట్ట సాంబశివరావు, బట్ట రామారావు, శ్రీకాంత్, మాటూరి నర్సింహారావు, సంతోష్, సాయికుమార్, నరేష్, ప్రశాంత్, నవీన్, గోవర్ధన్, కార్తీక్, ప్రవీణ్, బీ.ప్రవీణ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలి



జీపుజాతా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రాజేందర్

ములుగు రూరల్: హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలను ప్రభుత్వం వెంటనే పెంచాలని ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యుడు రత్నం రాజేందర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం విద్యార్థి పోరుగర్జన కార్యక్రమంలో భాగంగా జీపుజాతను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై 45 రోజులు గడుస్తున్న విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందలేదని అన్నారు. విద్యార్థులకు రూ.33తో మూడు పూటల భోజనం అందిచవలసి ఉందని అన్నారు. వసతి గృహాలకు ఫిబ్రవరి నుంచి మెస్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోకల రవి, రమేష్, జీవన్, శివ, సంజీవ, ప్రవీణ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కోయ భాషా దినోత్సవం



తెగల పెద్దలను శాలువాలు కప్పి సన్మానిస్తున్న నాయకులు

వెంకటాపురం(కె): మండల పరిధిలోని ఒంటి మామిడి పాఠశాల ఆవరణలో ఆదివాసీ నవ నిర్మాణ సేన ఆధ్వర్యంలో కోయ భాషా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యాయవాది చింత సమ్మయ్య హాజరై మాట్లాడారు. కోయ భాషా దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని అన్నారు. అనంతరం తెగల పెద్దలకు శాలువాలు కప్పి సన్మానించారు. ఒంటి మామిడి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు సిద్ధిబోయిన సర్వేశ్వరావు, ఆదివాసీ నవ నిర్మాన సేన నాయకులు మహేష్, ఉప సర్పంచ్ రవి, విజయ్, గోపి పోతురాజు తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న కార్మికుల సమ్మె



వెంకటాపురం(కె): మాట్లాడుతున్న కుమ్మరి శ్రీను



మంగపేటలో..

ఏటూరునాగారం: గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చూడాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రానికి వచ్చిన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బడే నాగజ్యోతికి కార్మికులు వినతి పత్రాన్ని ఇచ్చి వేడుకున్నారు. అనంతరం కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు ఇర్సవడ్ల రాజు మాట్లాడుతూ.. 51 జీఓను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు సర్వ వెంకన్న, లక్ష్మీనారాయణ, మీనాక్, వెంకటేశ్వర్లు, సమ్మక్క, పద్మ, భూలకిష్మ, బాబు, కల్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

కన్నాయిగూడెం: గ్రామ పంచాయతీ సిబ్బంది జీతాలు పెంచి, ఉద్యోగ భద్రతను కల్పించాలని కోరుతూ చేపట్టిన సమ్మె కొనసాగుతుంది. ఈ సందర్భంగా శుక్రవారం మండలంలో పర్యటించిన జెడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతికి పంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. సునార్కని సమ్మయ్య, కుమ్మరి కోటేష్, సురేష్, తదితరులు ఉన్నారు.

మంగపేట: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో పంచాయతీ సిబ్బంది చేపడుతున్న కొనసాగుతుంది. సమ్మెకు బీఎస్పీ నాయకులు శుక్రవారం మద్దతు తెలిపారు. అలాగే జీపీ కార్మికులు సీఐటీయూ మండల కార్యదర్శి ఎల్‌పీ ముత్యాలు ఆధ్వర్యంలో కలెక్టర్ ఇలా త్రిపాఠికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన రెండవ స్పెషల్ సమ్మరీ రివిజన్ ట్రైనింగ్ కార్యక్రమానికి హాజరై వెళ్తుండగా కలెక్టర్ ఇలా త్రిపాఠికి కార్మికులు తమ న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చె విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు.

వెంకటాపురం(కె): పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను అన్నారు. పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట కార్మికులు చేపటిన సమ్మెకు శుక్రవారం ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులను పనులు చేయాలని జిల్లా పంచాయతీ అధికారులు, సర్పంచ్, ఉప సర్పంచ్‌లు బెదిరింపులకు గురుచేస్తున్నారని ఆరోపించారు. పంచాయతీ కార్మికులకు సీపీఎం పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంకా రాములు, చిట్టెం ఆదినారాయణ, తోట నాగేశ్వరావు, కట్ల నర్సింహచారి , కంటెం సత్యం, బొగట విజయ్ తదితరులు ఉన్నారు.



ఏటూరునాగారం: నాగజ్యోతికి వినతిపత్రం సమర్పిస్తున్న కార్మికులు

నిత్యావసర సరుకుల పంపిణీ



భూపాలపల్లి రూరల్: నాలుగు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బాంబుల గడ్డ ప్రాంతంలో నిస్సహాయ స్థితిలో ఉన్న పలువురికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఉడుత ఐలయ్య(దివ్యాంగుడు), రామస్వామి లక్ష్మి(అంధురాలు), కార్తేవ్రుల ఐలయ్య(పక్షవాతం) ముగ్గురు వ్యక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ గారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు వర్షాల కారణంగా ఇబ్బందులు పడుతున్న వారికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేసినట్లు తెలిపారు. దేవర ముత్తు, ఫాస్టర్ జాన్ పాల్, స్థానిక యువత పాల్గొన్నారు.